తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
10 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 361
పేజీలు 10
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



# అయ్యప్పస్వామి పాదసేవలో..

# "పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు "



- భక్తి,సేవ,దాతృత్వానికి ప్రతీకగా పడిదల కుటుంబం
- మణికంఠుడి సేవలో నవీన్ కుమార్ దంపతుల ఆధ్యాత్మిక అంకితభావం
- అయ్యప్పస్వామి ఆలయానికి రూ.11 లక్షల మహా విరాళం.. ఔదార్యం చాటుకున్న నవీన్ కుమార్ దంపతులు
- అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు,పల్లకిసేవ
- అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజాసేవే లక్ష్యంగా నవీన్ కుమార్

నర్సంపేట , అక్టోబర్ 09 (తరంగాలు ప్రతినిధి ): నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన 21వ ఉత్తర ఫల్గుణ నక్షత్ర పడిపూజ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ముత్తోజిపేట గ్రామానికి చెందిన పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు ప్రత్యేక భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు, మహాకలశాభిషేకం, పుష్పాభిషేకం, పంబా ఆరాట్టు, పల్లకిసేవ నిర్వహించడంతో పాటు అన్నప్రసాద వితరణకు దాతలుగా వ్యవహరించారు. ఆలయ పునర్నిర్మాణానికి శాశ్వత స్థలదాతగా రూ.11 లక్షల విరాళాన్ని ప్రకటించి తమ భక్తిభావాన్ని, సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

## వైభవంగా పడిపూజ మహోత్సవం

అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహోత్సవం భక్తజన సందోహం మధ్య వైభవంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పదునెట్టాంబడి పై నిర్వహించిన పడిపూజతో ఆలయ ప్రాంగణం దివ్యకాంతులతో వెలిగిపోయింది. అయ్యప్పస్వామి నామస్మరణ, శరణుఘోష, భజనలతో ఆలయం మారుమోగింది. కళ్యాణరాముడు, రంగనాథ్ బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## మాడవీధుల్లో స్వామివారి పల్లకిసేవ

పడిపూజ అనంతరం పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు స్వామివారి పల్లకిసేవలో పాల్గొని, మంగళవాయిద్యాలు, భక్తుల నృత్యాల నడుమ ఆలయ మాడవీధుల్లో ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీకి వెంకటేశ్వరస్వామి పంచలోహ విగ్రహాన్ని అందజేశారు. అనంతరం నవీన్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు అండగా నిలిచేందుకు పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు శాశ్వత స్థలదాతగా రూ.11 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు నవీన్ కుమార్ వెల్లడించారు.

ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప దీక్ష భక్తిని, క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, స్థలదాతలు చెంచారావు, సాంబయ్య గౌడ్, రాజు, శ్రీరామ్ ఈశ్వరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, వీణ విజేందర్ రెడ్డి, వేముల నవీన్, దూపటి కుమారస్వామి, చిదిరాల రామ్ రెడ్డి, కేశపాక సాంబయ్య, కట్టస్వామి, కత్తి కిరణ్ గౌడ్, గజ్జి రాజు, బనోత్ మైబు, పూలుగుల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురుస్వాములు, భక్తులు, స్థానిక ప్రముఖులు కలిపి సుమారు 700 మంది హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460



https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
10 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 361
పేజీలు 10
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com


# 34 శాతం కన్నా ఎక్కువే ఇస్తాం

- స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున బీసీలకు సీట్లు
- బీసీలంటే గొడ్డలి పార్టీకి గిట్టదు
- అందుకే కోర్టుకెళ్లి రిజర్వేషన్లు అడ్డుకుంది
- అయినా టీడీపీ కట్టుబడి ఉంది
- వైసీపీ పాలనను ఓసారి గుర్తుచేసుకోండి
- అప్పట్లో ఎటుచూసినా విధ్వంసమే
- భూ వివాదాలు, ఆక్రమణలు, దందాలు..
- అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదు
- ప్రతి రైతు సమస్య పరిష్కారమే మా లక్ష్యం
- రాజముద్రతో 40 లక్షల పాస్‌పుస్తకాలిచ్చాం
- వచ్చే మార్చినాటికి మరో 51.91 లక్షలు
- వచ్చే రెండేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ప్రకాశం జిల్లా సభలో సీఎం చంద్రబాబు



ఒంగోలు, అక్టోబరు 9: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం కన్నా అధికంగానే సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వారందరినీ గెలిపించుకుని తీరుతామని ఉద్ఘాటించారు. గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లి అడ్డుకున్నా సరే బీసీల ప్రాతినిధ్యం పెంచేందుకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామంలో మీభూమి-మీహక్కు కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన రైతులు, మహిళలు, ప్రజలనుద్దేశించి

మిగతా 2వ పేజిలో..



# 50 శాతం దాటొద్దు!

- రిజర్వేషన్లపై మరోసారి తేల్చిచెప్పిన సుప్రీం
- బీసీలకు 34శాతం కోటాపై ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- స్థానిక సంస్థల్లో బీసీలకు కోటాపై ప్రభుత్వానికి నిరాశే
- హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం బెంచ్
- ఏకీకృత కుటుంబ సర్వే ఏ చట్టం కింద చేశారు?
- దానినెలా పరిగణనలోకి తీసుకుంటారు?
- జస్టిస్ దీపాంకర్ దత్తా ప్రశ్నలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సంకల్పించిన రాష్ట్రప్రభుత్వానికి నిరాశే ఎదురైంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టంచేసింది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన

మిగతా 2వ పేజిలో..

# పట్నం నుంచి పల్లెకు పయనం




- ఎన్‌హెచ్-65పై వాహనాల బారులు
- దసరా సెలవులకు హైదరాబాద్
- నుంచి సొంతూళ్లకు విద్యార్థులు
- ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్లు..

2వ పేజిలో..

# ఆర్టీసీ ఎన్నికల్లో ఈయూ కూటమి విజయం

- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,500 ఓట్ల మెజార్టీ
- కాంగ్రెస్ మద్దతిచ్చిన టీడబ్ల్యూయూకు ఎదురుదెబ్బ
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 26 బస్ డిపోల్లో
- 23 డిపోల్లో ఎంప్లాయిస్ యూనియన్ జయభేరి
- ముగిసిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు
- 98 శాతం పోలింగ్... 14, 15న పోస్టల్ బ్యాలెట్
- తుది ఫలితాలు ఈనెల 17న వెల్లడి

మిగతా 2వ పేజిలో..

# మేమే కాదు.. మీరూ లాభపడ్డారు



- భారతీయులకు ఉద్యోగాలొచ్చాయి ..అమెరికా సంపద పెరిగింది
- పరస్పరం ప్రయోజనం పొందాం..ఆ విషయాన్ని గుర్తించండి
- భారతీయ ఐటీ కంపెనీలనుపెర్మ్ నుంచి అమెరికా సస్పెండ్ చేయడంపై భారత్ తీవ్ర ఆక్షేపణ
- విదేశీ ఉద్యోగులు 'ఒప్పంద బానిసలుఅన్న వాన్స్ వ్యాఖ్యలపై ఆగ్రహం

వాషింగ్టన్, న్యూఢిల్లీ, అక్టోబరు 9: తమ ఉద్యోగులకు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పించే 'పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్' (పెర్మ్) నుంచి అంతర్జాతీయ, భారతీయ ఐటీ దిగ్గజ కంపెనీలను సస్పెండ్ చేస్తూ అమెరికా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత్ ఖండించింది. ఈ తరహా చర్యలు ఇరుదేశాల ఉమ్మడి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లవని స్పష్టం చేసింది. అమెరికన్లకు అవకాశాలు ఇవ్వకుండా విదేశీ ఐటీ నిపుణులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయన్న ఆరోపణలతో ఇన్ఫోసిస్, టాటా, విప్రో, హెచ్‌సీఎల్, మైక్రోసాఫ్ట్, అడోబ్, క్యాప్‌జెమినీ, కాగ్నిజెంట్ కంపెనీలను పెర్మ్ నుంచి అమెరికా సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం భారత విదేశాంగశాఖ ఒక ప్రకటన విడుదల

మిగతా 2వ పేజిలో..



# హైస్పీడ్ రైళ్ల అలైన్‌మెంట్ ఖరారు కాలేదు

- ఆ కారిడార్ల పేరిట ఇప్పుడు భూసేకరణ చట్టవిరుద్ధం
- అలైన్‌మెంట్ తేలాకే భూసేకరణ చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, అక్టోబరు 9 హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణె హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించిన అలైన్‌మెంట్లు ఇంకా ఖరారు కాలేదని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలైన్‌మెంట్ ఖరారుకాక ముందే హైస్పీడ్ రైలు కారిడార్ల పేరిట భూసేకరణ చేపడితే చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ రైల్వే కారిడార్లకు

మిగతా 2వ పేజిలో..

# ఏడాదిలోనే పనులు పూర్తవ్వాలి

- ఇతర ప్రాంతాల్లో వినియోగిస్తున్న సాంకేతికతను అధ్యయనం చేయండి
- భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా
- ఎక్కువమంది ప్రయాణించే మార్గాల్లో ప్రజా రవాణాను మెరుగుపరచాలి
- పీఆర్టీ.. కేబీఆర్ చుట్టూ సజావుగా ట్రాఫిక్
- 'క్యూర్'లో పనుల సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, అక్టోబరు 9 'ముంబై వంటి నగరాల్లో ఏడాదిలోపే పనులు పూర్తవుతున్నాయి. అక్కడ వినియోగిస్తున్న సాంకేతికత, పనుల తీరుపై అధ్యయనం చేయండి. ప్రారంభించిన పనులు ఏడాదిలోపు పూర్తయ్యేలా చూడండి" అని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్-ముంబై బుల్లెట్ ట్రైన్ మార్గానికి సమాంతరంగా రేడియల్ రోడ్డు నిర్మాణంపై అధ్యయనం చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలో ప్రజా రవాణా మెరుగు, వివిధ రహదారుల అనుసంధానం, రీ సైకిల్డ్ వాటర్ వినియోగంపై సీఎం రేవంత్ శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లో విపరీతమైన రద్దీఉన్న ప్రాంతాల్లో పీఆర్టీ ఏర్పాటుకు అవసరమైన అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. "భవిష్యత్తు అవసరాలకు తగినట్లు క్యూర్ పరిధిలో ప్రజారవాణా సదుపాయాలు మెరుగుపర్చాలి. ఎక్కువ మంది ప్రయాణించే ప్రదేశాలతోపాటు వివిధ కర్మాగారాల్లో పని చేసే కార్మికులు, ఉద్యోగులు రాకపోకలు సాగించే ప్రదేశాలను మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో అనుసంధానించేలా పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్టీ) డిజైన్ చేయాలి. ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్టీలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలి. సాధ్యమైనంత త్వరగా

మిగతా 2వ పేజిలో..

## మేమే కాదు.. మీరూ లాభపడ్డారు

భారత్ ఖండించింది. ఈ తరహా చర్యలు ఇరుదేశాల ఉమ్మడి ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లవని స్పష్టం చేసింది. అమెరికన్లకు అవకాశాలు ఇవ్వకుండా విదేశీ ఐటీ నిపుణులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయన్న ఆరోపణలతో ఇన్ఫోసిస్, టాటా, విప్రో, హెచ్‌సీఎల్, మైక్రోసాఫ్ట్, అడోబ్, క్యాప్‌జెమినీ, కాగ్నిజెంట్ కంపెనీలను పెర్మ్ నుంచి అమెరికా సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం భారత విదేశాంగశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. నిపుణులైన భారతీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగాలు చేయటం వల్ల భారత్‌కే కాదు, అమెరికాకూ అపారమైన ప్రయోజనాలు కలుగుతున్నాయని గుర్తు చేసింది. 'అమెరికా కంపెనీలు బలోపేతమవుతున్నాయి. అమెరికాలో సంపద పెరుగుతోంది' అని పేర్కొంది. అమెరికాలో పని చేస్తున్న విదేశీ ఉద్యోగులను ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఒప్పంద బానిసలు'గా పేర్కొనటాన్ని కూడా విదేశాంగశాఖ తీవ్రంగా ఆక్షేపించింది. 'ఇటువంటి వ్యాఖ్యలు సరైనవి కావు. అమెరికాలోని భారతీయ నిపుణులు బాగా చదువుకున్నవాళ్లు, ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణల రంగానికి తమ నైపుణ్యాలతో ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నవాళ్లు. తరతరాల వలసప్రజల శ్రమ, ఆవిష్కరణలతోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందింది అన్న విషయాన్ని మర్చిపోవద్దు' అని హితవు పలికింది.

### మాపై ప్రభావం ఉండదు: టీసీఎస్

పెర్మ్ నుంచి సస్పెండ్ చేయటం వల్ల తమ కంపెనీపై పెద్దగా ప్రభావం ఉండదని టీసీఎస్ ప్రకటించింది. అమెరికాలోని తమ సంస్థల్లో స్థానికులకే ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యమిస్తున్నామని, గత రెండేళ్లలో పెర్మ్ నియామకాలు రెండంకెల్లో కూడా లేవని స్పష్టం చేసింది. అమెరికా కార్మికశాఖ జారీ చేసే నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నట్లు పేర్కొంది. అమెరికాలో తమ కంపెనీకి చెందిన 31 కార్యాలయాలు, డెలివరీ సెంటర్లు నడుస్తున్నాయని.. వచ్చే ఐదేళ్లలో మరో 15 వేల మందిని ఉద్యోగాల్లోకి తీసుకోనున్నామని తెలిపింది. మైక్రోసాఫ్ట్ కూడా తాజా పరిణామంపై స్పందిస్తూ.. అమెరికాలోని తమ ఉద్యోగుల్లో మెజారిటీ అమెరికన్లేనని వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం ప్రభుత్వానికి తాము సమర్పించిన 6వేల హెచ్-1బీ వీసా దరఖాస్తుల్లో 20 శాతం మాత్రమే కొత్త వారివని స్పష్టం చేసింది. కాగా, వాన్స్ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికాలో పనిచేస్తున్న భారతీయులు తిరిగి ఇండియాకు వచ్చేయాలని జోహో సంస్థ వ్యవస్థాపకుడు శ్రీధర్ పిలుపునిచ్చారు.

### టెక్ దిగ్గజాలు జాతీయ సంపద: ట్రంప్

మైక్రోసాఫ్ట్‌తోపాటు కీలక టెక్నాలజీ కంపెనీల అధిపతులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ప్రతిష్ఠాత్మక 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' పురస్కారాలను అందజేశారు. ఈ అవార్డు అందుకున్న వారిలో సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్), ఎలాన్ మస్క్ (స్పేస్ ఎక్స్), సెర్జీ బ్రిన్ (గూగుల్), జెన్‌సన్ హువా (ఎన్‌విడియా), లిసా సు (అడ్వాన్స్ మైక్రో డివైజెస్) ఉన్నారు. వీరందరూ అమెరికాకు వలస వచ్చిన వారే కావటం విశేషం. ఈ టెక్ దిగ్గజాల అధిపతులను జాతీయ సంపదగా ట్రంప్ అభివర్ణించారు. 'మైక్రోస్ష?ఫ్టను గత 30 ఏళ్లలో విప్లవాత్మకంగా కొత్తపుంతలు తొక్కించి ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు, విద్యార్థులు, వినియోగదారులకు సాధికారత కల్పించటంలో సత్య నాదెళ్ల కీలక పాత్ర పోషించారు' అంటూ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఓవైపు, వీసా విధానాన్ని మైక్రోసాఫ్ట్ తీవ్రంగా దుర్వినియోగం చేసిందని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆరోపణలు గుప్పిస్తుంటే, మరోవైపు ట్రంప్ అదే సంస్థ అధిపతిని ఆకాశానికి ఎత్తటం విచిత్రం.

## హైస్పీడ్ రైళ్ల అలైన్‌మెంట్ ఖరారు కాలేదు

సంబం?ధించి శుక్రవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో అశ్వినీ వైష్ణవ్ చర్చించారు. అలైన్‌మెంట్లు ఖరారుకాక ముందే భూసేకరణ జరుగుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోందని కిషన్‌రెడ్డి ప్రస్తావించగా.. రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు. ఈ మూడు హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించి భూసేకరణ కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదనలు పంపలేదని తెలిపారు. ఈ కారిడార్లకు సంబంధించి ప్రస్తుతం మార్గాన్ని నిర్ధారించే (అలైన్‌మెంట్) అధ్యయనాలు కొనసాగుతున్నాయని వివరించారు. అధ్యయనాలు పూర్తయి, మార్గాన్ని ఖరారు చేసిన తర్వాత.. అలైన్‌మెంట్ల పూర్తి వివరాలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రైతులకు కూడా తెలియజేస్తామన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు

- అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య

హైదారాబాద్, అక్టోబర్ 09: భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

## 50 శాతం దాటొద్దు!

జీవోలు 105, 1065 రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. రాష్ట్రప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ శీల్ నాగుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వరుసగా 34 శాతం, 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం జీవోలు 105, 1065 జారీ చేయడం.. న్యాయవాది తాండవ యోగేశ్ వాటిని సవాల్ చేయడం.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించే సామాజిక రిజర్వేషన్లు 50 శాతాన్ని మించుతున్నాయనే కారణంతో హైకోర్టు ఆ రెండు జీవోలను కొట్టివేయడం తెలిసిందే. హైకోర్టు తీర్పును ఈ నెల 3వ తేదీన రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని అన్నివేళలా వర్తింపజేయడం తప్పనిసరి నిబంధనేమీ కాదని తెలిపింది. నిర్దిష్టమైన సమాచారం ఉంటే రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి దాటొచ్చని సుప్రీంకోర్టే గతంలో తీర్పులిచ్చిందని పేర్కొంది. కేవలం అంచనాలతో రిజర్వేషన్ల జీవోలు తీసుకురాలేదని.. 2025 డిసెంబరు నుంచి సమగ్ర ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహించి.. సామాజిక, ఆర్థికం, విద్య, ఉద్యోగం, నివాసం వంటి సమగ్ర వివరాలు సేకరించామని.. 2026 జూన్‌లో ఈ వివరాలను స్థానిక సంస్థల ముందుంచి ప్రజలు ధ్రువీకరించుకునే వెసులుబాటు కల్పించామని తన పిటిషన్‌లో తెలిపింది. ఈ పిటిషన్ శుక్రవారం ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వం సేకరించిన డేటాకు విశ్వసనీయత లేదంటూ తిరస్కరించడానికి ఎటువంటి కారణమూ లేదని రోహత్గీ అన్నారు.

## ఏడాదిలోనే పనులు పూర్తవ్వాలి

పనులు ప్రారంభమయ్యేలా చర్య లు తీసుకోవాలి" అని దిశానిర్దేశం చేశారు. ఇందులో ము ఖ్యమైన కాలనీల ఎంపిక, అత్యాధునిక సాంకేతికత, నిర్వహణకు పెద్దపీట వేయాలన్నారు. క్యూర్ పరిధిలో వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరిగేలా, రహదారుల్లో సజావుగా రాకపోకలు సాగించేలా ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని నిర్దేశించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేతో రాకపోకలు మరింత సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేకు వివిధ కాలనీల నుంచి వచ్చే రహదారులు కలిసే చోటుతోపాటు ఫ్రీ లెఫ్ట్, యూ టర్న్‌ల విషయంలో తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వైపు ఫ్లై ఓవర్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శంకర్‌పల్లి-చేవెళ్ల మధ్య ఇప్పుడున్న రహదారుల విస్తరణతోపాటు నూతన రోడ్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రీ సైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వల్లి, ఆలూరులోని డేటా సెంటర్లు, ఇతర పరిశ్రమలు రీసైకిల్డ్ వాటర్ వినియోగించుకునేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. హైరై జ్ బిల్డింగుల నిర్మాణం, ల్యాండ్ స్కేప్స్, పార్కుల్లో రీసైకిల్డ్ వాటర్ వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూర్ చట్టం అమలుకు సమన్వయంతో పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎంఆర్ఎల్ సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్‌నినోపై సీఎం ఫోకస్

- 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం
- ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చ
- ఇప్పటికే కేంద్రాన్ని రూ.20 వేల కోట్ల..సాయం కోరిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబరు 9 : రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కరువు ఛాయలు, చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. దీనిపై ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై వారితో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్తు డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడంతోపాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. మంత్రులతో నిర్వహించే సమావేశంలో వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై చర్చించే అవకాశముంది.

## ఇన్వెస్ట్ తెలంగాణ' పనులను త్వరగా పూర్తి చేయండి: భట్టి

హైదరాబాద్, అక్టోబరు 9 డిసెంబరు 7, 8, 9 తేదీలలో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కోసం ఏర్పాటైన వివిధ కమిటీలు పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కోసం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన వార్‌రూమ్‌ను శుక్రవారం ఆయన సందర్శించి సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ఠను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## 34 శాతం కన్నా ఎక్కువే ఇస్తాం

మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తాజా తీర్పుపై సభలో చంద్రబాబు స్పందించారు. సామాజికంగా, ఆర్థికంగా బీసీలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ఎన్టీఆర్ పాలనలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు ఇస్తే, తాను వచ్చాక 34 శాతం చేశానని, గత వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. వైసీపీ నిర్వాకంతో 16,800 పదవులు బీసీలు కోల్పోయారన్నారు. తిరిగి కూటమి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లను నిర్ణయిస్తే, దానిని వ్యతిరేకిస్తూ గొడ్డలి పార్టీ వాళ్లు కోర్టుకు వెళ్లారని అన్నారు. తొలి నుంచి గొడ్డలి పార్టీకి బీసీలంటే వ్యతిరేకత, చిన్నచూపే ఉందని విమర్శించారు. హైకోర్టు, సుప్రీంకోర్టు 34 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చాయని, అయితే అంతకన్నా అధికంగానే పార్టీ పరంగా బీసీలకు సీట్లుఇచ్చి గెలిపిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలంటే గొడ్డలి పార్టీకి వెన్నులో వణుకు పుడుతోందని, ఎన్నికల్లో ఓటమి చెందాక గ్రామాల్లో వారి కార్యకర్తలు బయటకురారని భయపడుతూ ఎలాగోలా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 'సర్'ను ఒకవైపు వ్యతిరేకిస్తూ మరోవైపు అది పూర్తయ్యాక ఎన్నికలు పెట్టాలని కోర్టుకు వెళ్లి రెండు నాల్కల ధోరణి ప్రదర్శించారని చంద్రబాబు విమర్శించారు.

**స్థానిక ఎన్నికల్లోనూ ఆశీర్వదించండి:**

నీటి సౌకర్యంతో అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు.. పట్టిసీమతో కృష్ణా డెల్టాకు గోదావరి నీరు తీసుకురావడం వల్ల శ్రీశైలం నుంచి వెలిగొండకు నీరివ్వగలిగామని వివరించారు. గోదావరి-కావేరి అనుసంధానర చేస్తే ఐదు రాష్ట్రాలు, ఐదు జీవనదులు అనుసంధానమై అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. ప్రధాని మోదీతోనూ ఈ విషయంపై చర్చించానని చెప్పారు. వెలిగొండ రెండోదశను కూడా రెండేళ్లలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, సంపద వృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మంచి ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. 'మంచి పని చేసేవారిని గుర్తిస్తే మంచి జరుగుతుంది. ఓసారి గత వైసీపీ పాలనను గుర్తుచేసుకోండి. అప్పట్లో ఎవరి మొహంలో నవ్వు అన్నది లేదు. ఇంట్లో, బయట కూడా భద్రత లేదు. ఎటుచూసిన విధ్వంసమే సాగింది. అలాంటి పరిస్థితి మళ్లీ రాష్ట్రానికి రాకూడదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అపూర్వ విజయం అందించినట్లు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు ఆశీర్వదించండి' అని కోరారు.

**పొలం వెళ్లాలే కానీ ఆఫీసుల చుట్టూ కాదు**

'గత ప్రభుత్వ హయాంలో ఎటుచూసినా భూవివాదాలు, ఆక్రమణలు, దందాలు సాగాయి. రీసర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారు. రైతుల భూములపై నాయకుడి ఫొటో వేసుకొని పాసుపుస్తకాలు ఇచ్చారు. పొలంలో సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకొని రైతులకు అభద్రత కలిగేలా చేశారు.

## పట్నం నుంచి పల్లెకు పయనం

హైదరాబాద్ సిటీ/ కేపీహెచ్‌బీ కాలనీ/చౌటుప్పల్, అక్టోబరు 9 దసరా సెలవులతో హైదరాబాద్ నుంచి ప్రజలు సొంతూళ్ల ?లబాట పట్టారు. పాఠశాలల విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులు పల్లెలకు బయలుదేరడంతో ఎంజీబీఎస్, జేబీఎ?సలతోపాటు కూకట్‌పల్లి, ఎల్‌బీ నగర్ ప్రాంతాలు రద్దీగా మారాయి. శనివారం నుంచి ఈ నెల 22 వరకూ 13 రోజుల దసరా సెలవుల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రమే సికింద్రాబాద్‌లోని జేబీఎస్ ప్రయాణికులతో నిండిపోయింది. మరోవైపు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రాంత వాసులు సొంతూళ్లకు బయలు దేరడంతో యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై విజయవాడ వైపు వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సమీపంలోని వినాయక దేవాలయం నుంచి చౌటుప్పల్‌లోని బస్టాండ్ వరకూ 6 కి.మీ దూరం ఒక్కో వాహనం దాటడానికి 60 నిమిషాల సమయం పట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులనెదుర్కొన్నారు. మరోవైపు, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో రోడ్లపైనే బస్సుల కోసం ప్రయాణికులు ఎదురు చూశారు. ఇక ఎల్‌బీ నగర్ నుంచి రద్దీకనుగుణంగా బస్సుల్లేకపోవడంతో ప్రజలు పడిగాపులు కాశారు. హాస్టల్ విద్యార్థుల రాకతో రాత్రి వేళ ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు కిక్కిరిసిపోయాయి. శని, ఆదివారాల్లో ప్రయాణికుల రద్దీకనుగుణంగా బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నా, ప్రయాణికుల డిమాండ్‌కు సరిపోవడం లేదు. రైళ్లలోనూ టికెట్ దొరకని పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల డిమాండ్‌కనుగుణంగా ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు గంటగంటకూ టికెట్ ధర రెండింతలు మూడింతలు పెంచేస్తున్నా, వారిని కట్టడి చేయడంలో రవాణాశాఖ అధికారులు విఫలం అవుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఈయూ కూటమి విజయం

హైదరాబాద్, అక్టోబరు 9 : తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీ మద్దతిచ్చిన ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) కూటమి విజయం సాధించిందని తెలిసింది. సుమారు 4,500 ఓట్ల ఆధిక్యంతో ఈయూ కూటమి గెలుపొందినట్లు సమాచారం. దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 సంఘాలు మూడు కూటములుగా ఏర్పడి బరిలో నిలిచాయి. ప్రధానంగా, టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎంయూ) ఒక కూటమిగా బరిలో నిలిస్తే.. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ), స్టాఫ్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూయూ) మరో కూటమిగా పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టీడబ్ల్యూయూ కూటమికి మద్దతు తెలిపింది. జిల్లాల్లో టీడబ్ల్యూయూ కూటమి పైచేయి సాధిస్తే.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈయూ జయభేరి మోగించింది. శుక్రవారం ఉదయం 5 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 115 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 98 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒక్కో ఓటరు రెండు ఓట్లు వేశారు. వాటిలో ఒకటి రాష్ట్ర గుర్తింపు సంఘానికి, మరో ఓటు స్థానిక గుర్తింపు సంఘానికి వేశారు. ఈనెల 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌లో 980 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అనంతరం, ఈనెల 17న తుది ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటిస్తారు. ఇక, గ్రేటర్ జోన్ హైదరాబాద్- సికింద్రాబాద్ రీజియన్‌లో 26 బస్ డిపోలు ఉండగా 23 స్థానాల్లో ఈయూ, మూడు చోట్ల టీడబ్ల్యూయూ ముందంజలో నిలిచాయి. ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు డిపోల వద్ద సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో మిశ్రమ ఫలితాలు వెలువడ్డాయి. నాగర్ కర్నూలు డిపోలో టీడబ్ల్యూయూ, గద్వాల డిపోలో ఈయూ, షాద్‌నగర్ డిపోలో మజ్దూర్ యూనియన్ విజయం సాధించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో టీడబ్ల్యూయూ ఆధిక్యంలో ఉంది. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని ఆరు డిపోల్లో ఐదు డిపోలు ఈయూ, టీఎంయూ పైచేయి సాధించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు డిపోల్లో టీడబ్ల్యూయూ కూటమి జయకేతనం ఎగురవేసినట్లు సమాచారం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చే ఏడు డిపోల్లో రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఈయూ నాలుగు డిపోల్లో, టీడబ్ల్యూయూ రెండు, టీజేఎంయూ ఒక డిపోలో ఆధిక్యం సాధించాయి. రీజియన్ ఎన్నికల్లో టీడబ్ల్యూయూ మూడు, ఈయూ, టీజేఎంయూ, టీఎంయూ ఒక్కో డిపోలో ఆధిక్యం ప్రదర్శించాయి. కరీంనగర్ రీజియన్లోని 11 డిపోల్లో ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డిపోల్లో రెండు డిపోల్లో టీఎంయూ కూటమి, ఒక డిపోలో ఐఎన్‌టీయూసీ కూటమి విజయం సాధించాయి. డిపో స్థాయిలో టీఎంయూ, రాష్ట్రస్థాయిలో ఐఎన్‌టీయూసీ కూటమి ముందంజలో నిలిచింది.

## వచ్చే నెల 19 నుంచి 22 వరకు ఐఆర్‌సీ

- హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో 85వ సదస్సు
- దేశవిదేశాల 3 వేల మంది ప్రతినిధుల రాక
- ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్,
- కేంద్రమంత్రి గడ్కరీ: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 9 వచ్చే నెల 19 నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ సదస్సును నిర్వహిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దేశవిదేశాల నుంచి 3 వేల మందికి పైగా ప్రతినిధులు రానున్నారని, 400 వరకు ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ముఖ్య అతి?థులుగా హాజరవుతారని.. ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులూ సదస్సుకు రానున్నారని తెలిపారు. ఐఆర్‌సీ సదస్సు నిర్వహణ, ఏర్పాట్లపై శుక్రవారం సచివాలయంలో అధికారులతో కోమటిరెడ్డి సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐఆర్‌సీ సదస్సును అన్ని విభాగాల సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, రవాణా, ఆహార ఏర్పాట్లతో పాటు పర్యాటక ప్రాంతాల సందర్శనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రింట్, ఎలక్ష?ట్రనిక్, డిజిటల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని, డిసెంబరులో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడులు ఆకర్షించేలా సదస్సు నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, నిపుణులు ఒకే వేదికపై సమావేశం కానుండటంతో తెలంగాణకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు పెట్టుబడులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు. రాష్ట్రంలో రెండోసారి ఐఆర్‌సీ సదస్సు నిర్వహణకు అవకాశం కల్పించిన కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కూడా ఆహ్వానించామని.. రాష్ట్రంలోని ఐఐటీ, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులనూ చర్చల్లో భాగస్వాములను చేయనున్నామని వెల్లడించారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 10 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో కూనూరు విద్యార్థి



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 9,(తరంగాలు)** అక్టోబర్ 3 నుండి 7 వ తేదీ వరకు బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ అంతర్రాష్ట్ర పోటీలు చత్తీస్గఢ్ లో నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు.జనగామ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన బుల్లె అమూల్య (9 వ తరగతి) టాప్ 5 ప్లేయర్ గా ఎంపికై తన క్రీడా ప్రతిభను చాటింది. బాలికల విభాగంలో తెలంగాణ రాష్ట్రం 7వ స్థానాన్ని కైవసం చేసుకోవడం వల్ల ఆల్ ఇండియా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లభించింది. చదువుల్లో సైతం క్లాస్ టాపర్ గా కొనసాగుతున్న అమూల్య క్రీడలను సైతం బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్తున్నట్లు హెడ్మాస్టర్ మహమ్మద్ పర్వాజ్ తెలిపారు.గత విద్యా సంవత్సరం కూడా పూజ శ్రీ అనే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి రాష్ట్ర జాతీయ స్థాయిలో మెరిట్ సాధించడం వల్ల బాసర ట్రిపుల్ ఐటీలో క్రీడా కోట క్రింద ప్రవేశం పొందినట్లు హెడ్మాస్టర్ తెలిపారు. అమూల్య కూడా భవిష్యత్తులో బాగా ఆడి బాసర ట్రిపుల్ ఐటీ మరియు మాసబ్ ట్యాంక్, వరంగల్ పాలిటెక్నిక్ లాంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీటు లభించేటట్లు కృషి చేయాలని హితువు పలికారు.వివిధ క్రీడాంశాల్లో విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని కృషి చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించారు. జాతీయస్థాయిలో పాల్గొని వచ్చిన అమూల్యకు బతుకమ్మ సంబరాల్లో క్రీడా సంబరంగా హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. అమూల్య ఎంపికకు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ను హెడ్మాస్టర్ మహమ్మద్ పర్వాజ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ సందర్భంగా కూనూరు పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు వివిధ స్థాయిలలో ఆడుటకు ప్రత్యక్షంగా పరోక్షంగా కృషి చేస్తున్న జనగామ జిల్లా బాధ్యులు గాదెపాక అయోధ్య, కాటంరాజిరెడ్డి, నీరటి ప్రభాకర్, కేశవరెడ్డి తదితరులకు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన ఎంపీడీవో



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 9 తరంగాలు**
వలిగొండ మండల పరిధిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి నాతాళ్లగూడెం గ్రామ పంచాయతీని సందర్శించి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తుది విడత ఆర్థిక సహాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం పులిగిల్ల గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని,ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ తుది విడత ఆర్థిక సహాయం పొందేందుకు అవసరమైన భాద్యతలు తీసుకోవాలని ప్రోత్సహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులకు మార్గనిర్దేశం చేయడం, నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించడం తమ విధుల్లో భాగమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శి సైదులు,లబ్ధిదారులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**జఫర్‌గఢ్ ప్రతినిధి, అక్టోబర్ 9,(తరంగాలు)** : సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 21వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా, 09.10.2026న జఫర్‌గఢ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమాచార అధికారి, నాయబ్ తహసీల్దార్ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, పౌరులకు ఉన్న హక్కులు, సమాచారాన్ని పొందే విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయండి

- మరోసారి ఎమ్మెల్సీ బరిలో అశోక్ సార్
- గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు చేసిన పాలకూరి అశోక్
- ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా
- వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయాలని,ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కొంతమంది రాత్రికి రాత్రే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పుట్టుక వస్తున్నారని, అటువంటి తగిన గుణపాఠం చెప్పాలని, నిత్యం జనం కోసం పనిచేసే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు.గత 12 సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిధులు లేవు, నియామకాలు లేవు. ఇంటికో ఉద్యోగం లేదు, ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు లేవు. ఊకదంపుడు ఉపన్యాసాలు, 420 హామీలు తప్ప నిరుద్యోగులకు మిగిలింది శూన్యం అని అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాన్ లోకల్ కబ్జా అత్తెసరు ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణలో నిరుద్యోగ భారతం. ప్రమాదపుటంచున ప్రభుత్వ విద్య నెలకొని ఉందని అన్నారు.
గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు.బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు,తెలంగాణ అస్తిత్వం తెలియని వారు, డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని, ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10 శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు.
గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని, ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని, లక్షల మందికి తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు భోదించానని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నడి రోడ్డుపై నిలబడి పోలీసుల దీగ్భంధాలు చేధించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతు నిలబడి గొంతు ఎత్తానని నిరుద్యోగులు, బిసిలు, ఎస్‌సి, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడతారని అన్నారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతుందని, నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రెండు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని పాతంలోకి తొక్కుతారని విమర్శించారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పన తన ఎన్నికల నినాదంని ప్రకటించారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల ప్రకటన ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్ లో 5300 ఉద్యోగాలతో ఆర్థిక శాఖ ఆమోదం పొందిన ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సిని ఉద్యోగ క్యాలెండర్లో ప్రకటించినా ఇప్పటివరకు దిక్కు లేదన్నారు.సర్కారు బడిని బాగు చేస్తామని రేవంత్ రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేదన్నారు. 33 జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు.పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ అస్తిత్వంను ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని, తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయ్యిందని, ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు అని ప్రశ్నించారు. మేమెంతో మాకంత నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.వి గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు భద్రు నాయక్ ,నాగరాజు,జి. వెంకటనారాయణ, ప్రణీత్,కృష్ణ,బి రమేష్,డి ఉదయ్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమంలో బీఆర్ఎస్ ముద్ర

- జిల్లా దశాబ్ది కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- అక్టోబర్ 10,11 తేదీల్లో జిల్లాలవారీగా వేడుకలు
- బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో, అక్టోబర్ 09,తరంగాలు** : తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా దశాబ్ది కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలవారీగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు.కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించిందని నామ పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు, విద్యా, వైద్య సదుపాయాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని తెలిపారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి ప్రాధాన్యత

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రూ.50 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు నామ వెల్లడించారు. ఖమ్మం ఐటీ హబ్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు, సీతారామ, భక్త రామదాసు ఎత్తిపోతల పథకాలు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆధునికీకరణ వంటి పనులు అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.ఖమ్మం బస్‌స్టాండ్, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాలు, భద్రాచలం వరద నివారణ చర్యలు, రహదారుల విస్తరణ, ఆధునిక జంక్షన్ల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు.

### సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి

రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గురుకుల విద్యాసంస్థలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, విద్యార్థులు, గిరిజనులకు ప్రయోజనం చేకూరిందని నామ పేర్కొన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం, పచ్చదనం, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసినట్లు వివరించారు.జిల్లాల ఏర్పాటు, అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా జిల్లా దశాబ్ది వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# జనగామ జిల్లా ఇన్‌చార్జిగా నీలం భాస్కర్ నియామకం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కీలక నిర్ణయం

**అక్టోబర్, 09(తరంగాలు న్యూస్)**
రఘునాథపల్లి: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా ఇన్‌చార్జిగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన నీలం భాస్కర్ నియమితులయ్యారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను ప్రోత్సహించడంప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో కమిటీ పనిచేస్తోంది.కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, జాతీయ



ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మరియు రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం ఈ నియామకం చేపట్టారు. జనగామ జిల్లా అధ్యక్షులు జావీద్ పాషా సహకారంతో రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ నీలం భాస్కర్ నియామకాన్ని ప్రకటించారు.జిల్లా ఇన్‌చార్జిగా నీలం భాస్కర్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతో పాటు, చట్టం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కులపై అవగాహన కల్పించేందుకు ఆయన కృషి చేయాలని కమిటీ ప్రతినిధులు ఆకాంక్షించారు.

# బస్వాపూర్ నిర్వాసితులకు అండగా ప్రజా ప్రభుత్వం

- లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 9 తరంగాలు** యాదగిరిగుట్ట బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ
బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సంక్షేమం, పునరావాసానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రాంత అభివృద్ధి సాధించడంతో పాటు,ఆ ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు తగిన న్యాయం చేయడం, వారికి నివాస వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.
గతంలో నష్టపరిహారం కోసం లప్పనాయక్ తండా వాసులు ఉద్యమిస్తున్న సమయంలో కూడా అన్నదానం పెట్టించి మద్దత్తు తెలియజేశామను ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క పాదయాత్ర లో బాగంగా మీకు న్యాయం చేస్తామన్న హామీ మేరకు,నష్టపరిహారంతో ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల విషయం లో ప్రత్యేక కోట ఇస్తామన్నారు.భూములు కోల్పోయిన కుటుంబాలు ఆందోళన చెందకుండా,వారికి భరోసా కల్పించి, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేందుకు అవసరమైన పునరావాస చర్యలు చేపట్టడం ముఖ్యమని అన్నారు. లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేయడం ద్వారా వారు తమ సొంత ఇంటి నిర్మాణానికి ముందడుగు వేసే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఇల్లు ఇవ్వటమే కాకుండా మినీ బంజారాహిల్స్ లాగా మారుస్తామన్నారు.ఇక్కడ ఇల్లు నిర్మాణం అయ్యాక మాత్రమే తండా లో కాళీ చేయిస్తామని.తండా కాళీ చేయించక మాత్రమే టీఎంసీ పెంచుతామన్నారు రూ.26.50 కోట్లతో పునరావాసం, 250 ప్లాట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పరిష్కార మార్గాలను అన్వేషించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో నిర్వాసితుల సంక్షేమాన్ని విస్మరించకుండా,వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లప్ప నాయక్ తండా గ్రామస్తులు,నిర్వాసిత కుటుంబాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పోరాట స్ఫూర్తి చేగువేరా

- చేగువేరా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన జిల్లా పిడిఎస్ యూ కార్యదర్శి జే.గణేష్




**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 9, ( తరంగాలు):** క్యూబా విప్లవకారుడు, సామ్రాజ్యవాద వ్యతిరేకి చేగువేరా వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) ఆధ్వర్యంలో చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిడిఎస్ యూ ప్రధాన కార్యదర్శి జే.గణేష్ మాట్లాడుతూ,క్యూబా దేశంలో పుట్టి వైద్య వృత్తిని అభ్యసించి యువకుడిగా కమ్యూనిస్టు జీవితాన్ని ప్రారంభించి క్యూబా దేశ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు మోటార్ సైకిల్ యాత్ర చేసి క్యూబా ప్రజలను విముక్తి మార్గాన్నా నడిపించి అమెరికా సామ్రాజ్య వాదాన్నికి వ్యతిరేకంగా పోరాటాన్ని చేస్తూ, క్యూబాలో కార్మిక రాజ్యాన్ని స్థాపించి బొలివియా ప్రజల విముక్తి కోసం క్యూబా వదిలి బొలివియాకు వెళ్లి పోరాటం చేస్తున్న క్రమంలో అమెరికా పోలీసులకు చిక్కి అమరుడైన చేగువేరా, ప్రపంచ దేశాల యువ చిహ్నంగా మారాడని సామ్రాజవాదానికి వ్యతిరేకంగా చేగువేరా పోరాటం నిత్య స్ఫూర్తిదాయకమని, నేడు పెట్టుబడిదారీ ఆధిపత్య దేశాలు తమ సామ్రాజవాదాన్ని విస్తరించేందుకు యుద్ధ సన్నాహాలు చేస్తున్నారని చేగువేరాస్ఫూర్తితో సామ్రాజవాదాన్ని విద్యార్థులు యువత వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కుల, మత రాజకీయాలతో దేశ అభివృద్ధి కుంటుపడుతుందని నేడు యువత దేశ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకొరకు చేగువేరాను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందు, వేణు, చరణ్, గోపాల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ రీతిలో బొడ్డెమ్మ వేడుకలు ఆటపాటలతో మహిళల సందడి

- లయన్స్ మాన్యత క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ తెలంగాణ ఎసెన్స్ అక్టోబర్ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ వేడుకలను మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మానుకోటలో నూతనంగా ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ మహబూబాబాద్ మాన్యత ఆధ్వర్యంలో తొలి కార్యక్రమంగా మూడు రోజులపాటు బొడ్డెమ్మ ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో బొడ్డెమ్మను ప్రతిష్ఠించి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు ముందు బొడ్డెమ్మ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మాన్యత క్లబ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మ తల్లిని పూలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బొడ్డెమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయ నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ ప్రాంగణమంతా మహిళల కోలాటాలు బొడ్డెమ్మ పాటలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా లయన్స్ మాన్యత క్లబ్ అధ్యక్షురాలు వేలూరు శ్యామలాదేవి కార్యదర్శి బండి అరుణ పరకాల కళావతి క్లబ్ సభ్యులు పరకాల లక్ష్మి రంగా వజ్జుల సునీత వడ్డేపల్లి సునీత కీసర సుధారెడ్డి రూపిరెడ్డి శ్రీలత అమృతం స్వర్ణ కైరం కొండ విజయ కైరం కొండ లలిత పరకాల శ్రీదేవి కొల్లూరు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో చెరువు నింపడంతో ఎమ్మెల్యే, ఎంపీకి పాలాభిషేకం





**రఘునాథపల్లి:అక్టోబర్ 9,(తరంగాలు న్యూస్)** రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామ చెరువును గోదావరి జలాలతో నింపడంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కావ్యకు గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజున పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోనే అంజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి లోనే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కష్టకాలంలోనూ గ్రామ చెరువును గోదావరి జలాలతో నింపేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ కడియం కావ్యకు కూడా గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కన్నాయపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే, ఎంపీ అందిస్తున్న సేవలు మరువలేనివని, గ్రామ ప్రజలు వారికి జీవితాంతం రుణపడి ఉంటారని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్రారెడ్డితో పాటు ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ కుమార్ డీఈ జ్యోతి ఏఈలు శ్యామ్ సంగీతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాష్పాక శ్రీవాణి కుమార్ వార్డు సభ్యులు మల్కాపురం భాస్కర్ మల్కాపురం రాజు మంతపురి అనిల్ మంతపురి యాదయ్య రామగోని విజయ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్కాపురం లక్ష్మీనారాయణమహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల జీవితాల్లో బతుకమ్మ పండుగ సంతోషాలు నింపాలి

- వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి



**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09,తరంగాలు** : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు.ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.మరోసారి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ, ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అబ్బిడి రాజిరెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి గట్కా బరిలో పల్లవి హైస్కూల్ విద్యార్థిని రక్షిత

- జోనల్ నుంచి రాష్ట్రస్థాయికి.. రక్షిత ప్రస్థానం
- చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: చైర్మన్ రాచకొండ అశోక్ చారి



**పర్వతగిరి,అక్టోబర్ 09,తరంగాలు ప్రతినిధి** : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి హైస్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని ధర్మసోత్ రక్షిత 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) రాష్ట్రస్థాయి గట్కా క్రీడా పోటీలకు ఎంపికైంది. జోనల్, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన ఆమె ఈ నెల 10 నుంచి 12 వరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని పీవీఆర్ మోడల్ స్కూల్‌లో జరిగే పోటీల్లో పాల్గొననుంది.ఈ సందర్భంగా పల్లవి హైస్కూల్ యాజమాన్యం రక్షితను ప్రత్యేకంగా అభినందించింది. పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కరస్పాండెంట్ గంజి మహేందర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. డైరెక్టర్ కోటగిరి రమేష్ మాట్లాడుతూ విద్య, క్రీడలు విద్యార్థుల జీవితానికి రెండు కళ్లలాంటివని తెలిపారు. ప్రిన్సిపల్ మేకల అశ్విని మాట్లాడుతూ రక్షిత విజయం ఇతర బాలికలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.విద్యార్థినికి శిక్షణ అందించిన పీఈటీ శ్రవణ్ కుమార్, కోచ్‌లు కవిత, దయాకర్లను యాజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు రాజు, నవ్యశ్రీ, వకుళాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని రక్షితకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పతకం సాధించి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఐనవోలు మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక: మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్



**ఐనవోలు, అక్టోబర్ 09, (తరంగాలు ప్రతినిధి ):** ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు.. ముఖ్యంగా ఆడపడుచులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.బతుకమ్మ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పండుగల విశిష్టతను భావితరాలకు అందిస్తూ మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని నకరకంటి మోహన్ గౌడ్ ఆకాంక్షించారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# బతుకమ్మ కోసం శ్రీరామ మందిరంలో బతుకమ్మ ఆడే మహిళల కోసం గాంధీ పార్కులో తాత్కాలిక ఏర్పాట్లు





- ఏర్పాట్లు పరిశీలిస్తున్న స్థానిక 33 వ వార్డు కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు** మహబూబాబాద్ జిల్లా రేపటినుండి బతుకమ్మ పండుగ ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలకు ఆరాధ్య పండుగ అయిన బతుకమ్మ సంబరాలలో భాగంగా రేపు మొదటి రోజు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ మందిరం కు వచ్చే మహిళా భక్తులు బతుకమ్మ ఆడటానికి వారి కోసం గాంధీ పార్కు నువ్వు సైతం తాత్కాలికంగా శుభ్రం చేపిస్తూ నేడు ఏర్పాట్లను స్థానిక 33 వ వార్డు కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీ పార్కును సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు గాంధీ పార్కు అభివృద్ధికి 40 లక్షల రూపాయలతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు శ్రీరామ మందిరంలో రేపు బతుకమ్మ ఆడే మహిళలు ఎక్కువైన సందర్భంలో గాంధీ పార్క్ లో సైతం బతుకమ్మ సంబరాల ఆడుకోవచ్చని బి అజయ్ సారథి రెడ్డి తెలిపారు దీనికోసం గాంధీ పార్కును సిద్ధం చేస్తున్నట్టు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా చర్యలు తీసుకొని మహిళలకు అందుబాటులో ఉండే విధంగా చేస్తామని తెలిపారు భవిష్యత్తులో అన్ని రంగాల్లో గాంధీ పార్క్ ను ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తండా శ్రీనాథ్ పాల్గొన్నారు.

# బాలవికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగ్స్ పంపిణీ





**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 9,(తరంగాలు)**:మండలం లోని షాపల్లి గ్రామంలో బాలవికాస ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లాత్ బ్యాగ్స్ కార్యక్రమానికి ముఖ్యతిదిగా హాజరైన సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ .క్లాత్ బ్యాగ్స్ దాతలు కొడారి యాకయ్య, ఎండీ ముస్తఫా, ఊకంటి పద్మ, యాతం మమత, వారి సొంత ఖర్చులతో ఇచ్చినటువంటి క్లాత్ బ్యాగ్స్ ను గ్రామస్తులు అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పర్యావరణం పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ ను నివారించాలని ప్రతి ఒక్కరు క్లాత్ బ్యాగ్స్ వాడి పర్యావరణాన్ని కాపాడాలని కోరడం జరిగింది.

# డీజిల్ చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 9 తరంగాలు** వలిగొండ మండల కేంద్రంలో రామన్నపేట భువనగిరి టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన డీజిల్ చోరీ కేసులకు సంబంధించి ఒక నిందితుడిని వలిగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ. 1,70,000 నగదు,ఒక బాలెనో కారు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలు: పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని బోరబండ,ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన సయ్యద్ సోహైల్ అలియాస్ పప్పు సోహైల్ 24ను అక్టోబర్ 9న ఉదయం అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా అతడి వద్ద నుంచి డీజిల్ చోరీకి ఉపయోగించినట్లు పేర్కొన్న వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చోరీ కేసు ఎలా వెలుగులోకి వచ్చిందంటే సెప్టెంబర్ 21న లోతుకుంట గ్రామానికి చెందిన లారీ యజమాని కొత్త శ్రీనివాస్ వలిగొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరి లారీలు విశాఖపట్నం నుంచి తిరిగి వచ్చిన అనంతరం సెప్టెంబర్ 20 న వలిగొండలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉంచారు. మరుసటి రోజు తెల్లవారు జామున లారీల వద్దకు వెళ్లి పరిశీలించగా,మూడు లారీల డీజిల్ ట్యాంకులు తెరిచి





ఉండటంతో పాటు డీజిల్ చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ ఫిర్యాదుపై వలిగొండ పోలీసులు క్రైమ్ నంబర్ 251/2026,బీఎన్ఎస్ సెక్షన్ 303(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఐదు కేసుల్లో నిందితుడి ప్రమేయం ఉన్నట్లు పోలీసుల వెల్లడి:పోలీసుల ప్రకారం,అరెస్టయిన నిందితుడికి వలిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు,రామన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు, భువనగిరి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక డీజిల్ చోరీ కేసుతో సంబంధం ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులకు సంబంధించి మరో నలుగురు నిందితులు గణేష్, సల్మాన్,షఫీ,ఇమ్రాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు:- రూ. 1,70,000 నగదు- నీలం రంగు మారుతి సుజుకి బాలెనో కారు (నంబర్ ప్లేట్ యా-07-+ఔ-3681)- కారు నంబర్ ప్లేట్- ఒక ఇనుప రాడ్- ఒక ప్లాస్టిక్ పైపు- 16 ప్లాస్టిక్ క్యాన్లు- ఒక వివో మొబైల్ ఫోన్‌డీజిల్‌ను ఇతర వాహనదారులకు విక్రయించడం ద్వారా సంపాదించినట్లు భావిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అరెస్టయిన నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. పోలీసు అధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు జిల్లా ఎస్పీ శ్రీ అక్షాంశ్ యాదవ్, ఐపీఎస్ పర్యవేక్షణలో,చౌటుప్పల్ డివిజన్ డీఎస్పీ పి.మధుసూధన్ రెడ్డి ఆదేశాల మేరకు,రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం రవికుమార్,వలిగొండ పోలీసు అధికారులు ఎ శ్రీకాంత్ రెడ్డి మరియు వారి బృందం ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు. కేసును ఛేదించిన వలిగొండ పోలీసులను ఉన్నతాధికారులు అభినందించి తగిన విధంగా పురస్కరించనున్నట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

## రామ్ చరణ్ కీలక నిర్ణయం.. బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పారా?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంది.రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.తాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌లో ఓ చేదు అనుభవంగా మిగిలిపోయింది.

# షాపల్లి గ్రామంలో సర్వే నంబర్ 54లో ఉన్న 3 ఎకరాల భూమిని దేవుని మాన్యంగా గుర్తించాలి

- కోరుకొప్పుల నగేష్ గౌడ్
- బిజెపి మండల అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 9,(తరంగాలు):** మండలం లోని షాపల్లి గ్రామంలో సర్వే నంబర్ 54 లో ఉన్న మొత్తం భూమిలో 4 ఎకరాల 1గుంట పోగ మిగిలిన 3ఎకరాల భూమిని హనుమాన్ దేవాలయ భూమిగా హద్దులు ఏర్పాటు చేయాలి అలాగే సర్వే నంబర్ 135 లో గల 2ఎకరాల 24 గుంటల ఈనాం భూమినీ గ్రామపంచాయతికి చెందే విధంగా గత రికార్డులను పరిశీలించి గ్రామానికి చెందేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జాఫర్ ఘడ్ మండల కమిటి తరుపున తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్ కి బాత్ మండల కన్వీనర్ షాపల్లి బిజెపి నాయకుడు ఏడేల్లి కార్తీక్ పాల్గొన్నారు.

## మార్గదర్శిని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 9, ( తరంగాలు)**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన మార్గదర్శిని పాఠశాలలో దసరా సెలవుల నేపథ్యంలో మార్గదర్శి యాజమాన్యం ఆధ్వర్యంలో ముందస్తుగా బతకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ పండగ వాతావరణాన్ని మార్గదర్శిని పాఠశాలలో తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్ల మల్లేశం సంస్కరణ సభ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 9,(తరంగాలు** ):వరంగల్ లోని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ , ప్రముఖ విద్యావేత్త తాళ్ల మల్లేశం గారి సంస్కరణ సభ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య గారు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందుబస్ డిపోలో ఐక్య కూటమి ఘనవిజయం

- సంబరాల్లో కార్మికులు



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 9, ( తరంగాలు): ఇల్లందులో** అత్యంత ప్రతిష్టత్మకంగా జరిగిన ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో టిడబ్ల్యూయూ, ఎస్డబ్ల్యూఎఫ్, ఎస్డబ్ల్యూ సంఘాలు ఐక్య కూటమి ఘన విజయం సాధించింది. ఇల్లందు బస్సు డిపోలో మొత్తం ఓట్లు 106 కాగా పోలైన ఓట్లు 102 ఇందులో రీజియన్ ఓట్లలో ఎస్డబ్ల్యూఎఫ్ 84, ఎన్ఎంయు 17 ,చక్రం ఒకటి. స్టేట్ బ్యాలెట్ ఓట్లలో పోలు కాగా టీఎంయూ 72 ఇయూ 30 సాధించింది. ఇల్లందు బస్సు డిపోలో తొలిసారి జరిగిన ఎన్నికల్లల్లో గుర్తింపు సంఘంగా ఎస్డబ్ల్యూఎఫ్( సిఐటియు) బోనీ కొట్టింది ఈ సందర్భంగా కార్మికులు సంతోషంతో సంబరాలు చేశారు.





# మళ్లీ రంజీ ట్రోఫీలో జడేజా.. టెస్టు సన్నద్ధత అదిరేనా..!

భారత క్రికెటర్ రవీంద్ర జడేజా మళ్లీ దేశవాళీలో బరిలోకి దిగనున్నాడు. స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ విజయంలో భాగమైన జడ్డూ వచ్చే రంజీ ట్రోఫీలో సౌరాష్ట్ర (ూశీబతీుంష్ట్రతీు) తరఫున ఆడనున్నాడు. వచ్చే సీజన్ (2026-27)కు అందుబాటులో ఉంటానని చెప్పడంతో సెలెక్టర్లు అతడిని ఎంపిక చేశారు. న్యూజిలాండ్(చీవషఓమ్శీుఅఎ)తో రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహకంగా ఈ ఆల్‌రౌండర్‌కు రంజీ ట్రోఫీ ఉపయోగపడనుంది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో కీలకమైన టెస్టు సిరీస్‌కు ముందు రవీంద్ర జడేజా దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. నవంబర్‌లో న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు సన్నద్ధతగా అతడు 92వ రంజీ ట్రోఫీ సీజన్‌లో బరిలోకి దిగనున్నాడు. సీనియర్ పేసర్ జయదేవ్ ఉనాద్కట్(జ్ఖుఎవజ ఖఋుఎఫ్) కెప్టెన్‌గ శుక్రవారం ప్రకటింటించిన సౌరాష్ట్ర స్క్వాడ్‌లో ఈ స్పిన్ ఆల్‌రౌండర్ ఉన్నాడు. 16మందితో కూడిన స్క్వాడ్‌లో జడ్డూతో పాటు యువపేసర్ చేతన్ సకారియా, నీల్ పాండ్యా, తరంగ్ గొయెల్ తదితరులు బౌలింగ్ దళంలో కీలకం కానున్నారు.

### లీగ్ దశలో వీటితో

అక్టోబర్ 11వ తేదీ నుంచి రంజీ ట్రోఫీ 2026-27 మొదలవ్వనుంది. ఎలైట్ గ్రూప్ బీలో ఉన్న సౌరాష్ట్ర.. లీగ్ దశలో ఆంధ్ర, అస్సాం, ఛత్తీస్‌గఢ్, హైదరాబాద్, కర్నాటక, పంజాబ్, త్రిపుర జట్లను ఢీకొట్టనుంది. ఇదివరకు ఉనాద్కట్ సారథ్యంలో రెండుసార్లు (2019-20, 2022-23) విజేతగా నిలిచిన ఈ జట్టు నిరుడు లీగ్ దశలోనే వెనుదిరిగింది. గతంలో సౌరాష్ట్ర తరఫున ఒకే మ్యాచ్‌లో 12, ఇంకోసారి 11 వికెట్లతో రాణించిన జడేజా రాకతో మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటోంది ఉనాద్కట్ బృందం. ఇక.. కివీస్‌తో టెస్టుల విషయానికొస్తే వెల్లింగ్‌టన్‌లో నవంబర్ 19న తొలి టెస్టు.. ఆపై నవంబర్ 27న క్రిస్ట్‌చర్చ్‌లో రెండో మ్యాచ్‌లో ఉండనుంది.

# ఇల్లెందులపాడు సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం ముగింపు వేడుకలు



**ఇల్లెందు ప్రతినిధి, అక్టోబర్ 9 ( తరంగాలు):** పోషకాహారంపై అవగాహన పెంపొందించడంతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర సూచించారు. ఇల్లెందులపాడు సెక్టార్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం ముగింపు ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పోషణ ప్రతిజ్ఞ చేయడంతో పాటు మహిళలు బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ అరుణకుమారి, జిల్లా మిషన్ శక్తి జనరల్ స్పెషలిస్ట్ జుబేదా, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, ఇల్లెందులపాడు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యా కమిటీ చైర్మన్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

- మనసు గెలిస్తేనే జీవితం గెలుపు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):**
మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ష్టానిక వికాస్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈకార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దూదికట్ల సత్యం అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు , కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బగా దూదికట్ల సత్యం మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమైందని అన్నారు. ఈఅంశంపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు 1992నుండి ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య ప్రతియేటా అక్టోబర్ 10వ. తేదీన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. క్షణం తీరికలేని ఈ ఆధునిక కంప్యూటర్ యుగంలో వయసు బేధం లేకుండా ప్రతిఒక్కరూ మానసికాందోళనకు గురవుతున్నారని వాపోయారు. జీవన వ్యయం, పోటీతత్వానికి తోడు దుర్వ్యసనాలకు లోనై మానసికంగా క్రుంగి పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. వత్తిడి, నిరాశనిస్పృహలకు లోనైనప్పుడు మనల్ని ప్రేమించే వ్యక్తులతో సమస్యను పంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా మానసికం ప్రశాంతత, జీవితానికి భరోసా కలుగుతుందని అన్నాడు. మనిషి శారీరకంగా ఎంత దృడంగా ఉన్నప్పటికీనీ మానసిక ఆరోగ్యమే జీవితాన్ని ఆత్మవిశ్వాసం వైపు నడిపిస్తుందన్నాడు. అచంచలమైన మనస్సును ఎప్పుడూ మన ఆధీనంలోనే ఉండాలన్నారు. తద్వారా మనస్సు మస్తిష్కంలో గూడుకట్టుకున్న చెడు ఆలోచనలవైపు పయనించదన్నాడు. మానసికాందోళనలో వున్నవారికి ఒక మంచిమాట, ధైర్యాన్ని అందించడం ద్వారా వారి మనస్సు తేలిక పడుతుందన్నారు. ఆరోగ్యకరమైన మనస్సులు, బలమైన వ్యక్తులు, ఆనందకరమైన సమాజం కోసం మనందరం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రోటేరియన్ బిక్కి వెంకటేశ్వర్లు , వల్లాల రమేష్ , కళాశాల అధ్యాపకు బృందంతో పాటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నారం పల్లవి హైస్కూల్‌లో "ముందస్తు బతుకమ్మ సంబరాలు"





- కోలాటాలు,బతుకమ్మ పాటలతో సందడి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ -- చైర్మన్ రాచకొండ అశోక్ చారి

**పర్వతగిరి , అక్టోబర్ 09,(తరంగాలు ప్రతినిధి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల పూలతో, అందమైన బతుకమ్మలతో అలంకరించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బతుకమ్మల చుట్టూ కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. చిన్నారుల ఆటపాటలు, కోలాటాలు, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగి అన్నారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకృతిని, పూలను, స్త్రీశక్తిని గౌరవించే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ఆచార వ్యవహారాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకొని భావితరాలకు అందించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ గంజి మహేందర్ మాట్లాడుతూ ప్రతి పండుగ వెనుక ఒక ప్రత్యేకమైన చరిత్ర, ఆధ్యాత్మికత, సాంస్కృతిక ప్రాముఖ్యత దాగి ఉంటాయని తెలిపారు. పండుగలను ఎందుకు జరుపుకుంటాం, ఎలా జరుపుకోవాలి, వాటి ద్వారా సమాజానికి అందే సందేశం ఏమిటనే విషయాలను విద్యార్థులకు తెలియజేయడం ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఐకమత్యం, సోదరభావం, క్రమశిక్షణ, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని వివరించారు. విద్యతోపాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ కోటగి రమేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బతుకమ్మ పండుగలో ఉపయోగించే పూల విశిష్టతను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. తంగేడు పూలు, గునుగు పూలు, బంతి పూలు, చామంతి పూలు, గుమ్మడి పూలు, కట్ల పూలు వంటి వివిధ రకాల ప్రకృతి సిద్ధమైన పూలతో బతుకమ్మను అందంగా పేర్చుకుంటారని వివరించారు. ఒక్కో పువ్వుకు ప్రత్యేకమైన సహజ లక్షణాలు, సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తంగేడు పువ్వుకు బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానం ఉందని, గునుగు పూలు బతుకమ్మ అలంకరణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు. రంగురంగుల పూలను ఒకదానిపై మరొకటి పేర్చి బతుకమ్మను రూపొందించడం మన తెలంగాణ సంప్రదాయ ప్రత్యేకత అని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, పూల మొక్కలను సంరక్షించడం వంటి గొప్ప విలువలను నేర్చుకోవచ్చని తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల చదువుతోపాటు మన తెలంగాణ పండుగల చరిత్ర, పూల విశిష్టత, ప్రకృతి పరిరక్షణ, సాంస్కృతిక సంప్రదాయాల గురించి తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మేకల అశ్విని మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో పండుగలకు ఎంతో విశిష్ట స్థానం ఉందని, ప్రతి పండుగ మనకు ఆధ్యాత్మికతతోపాటు సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం, కుటుంబ విలువలను నేర్పుతుందని వివరించారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినుల సందడి అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణమంతా బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు రాజు, నవ్యశ్రీ, వకుళదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది, ఇతర పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.



# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

- ఆడపడుచులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక స్వాతి



**రఘునాధపల్లి:అక్టోబర్ 9, (తరంగాలు న్యూస్)**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోడూరు గ్రామ మూడో వార్డు సభ్యురాలు దుబ్బాక స్వాతి అజిత్ కుమార్ గౌడ్ కాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగశుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధిస్తూ, పూలతో పండుగను జరుపుకునే గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఈ పండుగ ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ భావితరాలకు మన సంస్కృతిని అందించాలని ఆమె కోరారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# సమాచార హక్కు చట్టంతో పారదర్శకత ప్రజా భాగస్వామ్యంతో సుపరిపాలన





- సమాచార హక్కుపై ప్రజల్లో అవగాహన పెంచాలి.
- చట్టం అమలులో అధికారులు బాధ్యతగా పనిచేయాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్.9 (తరంగాలు**

మహబూబాబాద్ జిల్లా సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరుగుతుందని, ప్రజా భాగస్వామ్యంతో సుపరిపాలన సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ అన్నారు. సమాచార హక్కు వారోత్సవాలు--2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం--2005 జిల్లా స్థాయి వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాచార హక్కు వారోత్సవాలు--2026 రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, డి.ఆర్.ఓ నాగలక్ష్మి అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తామని, విధుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని కోరే విధానాన్ని ప్రజలకు వివరించాలని, ప్రజాప్రతినిధులు, పౌరులు, పౌరసమాజ సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. చట్టం అమలులో ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. తమ విధులు, బాధ్యతలు, చట్టంలో నిర్దేశించిన గడువు, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించాలని, సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన అవగాహన పత్రాలు, నోటీసులను స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ప్రదర్శించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా పాలనపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సమాచారం కోసం వచ్చే పౌరులకు దరఖాస్తు ప్రక్రియపై తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పారదర్శకత జవాబుదారీతనాన్ని రోజువారీ విధుల్లో భాగంగా పాటించాలని, ప్రజలకు సమాచారాన్ని చేరువ చేయడంలో ప్రతి అధికారి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం (=× ాాష్, 2005) లోని సెక్షన్ 4(1) ప్రకారం సమాచారాన్ని స్వచ్ఛందంగా తెలిపినందుకు గాను గవర్నర్ గారి చేతుల మీదుగా మహబూబాబాద్ మునిసిపల్ కమీషనర్ బి.వినోద్ కుమార్ ప్రశంసా పత్రం మరియు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ పవన్ కుమార్, జిల్లా అధికారులు, పిఐఓ లు, అసిస్టెంట్ పిఐఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల కష్టాలు తెలుసుకున్న ఎస్టీ మోర్చా



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):**

మహబూబాబాద్ జిల్లా జామలపల్లిలోని విద్యా భారతి, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలను ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గూగుల్ సురేష్ నాయక్, ఎస్టీ మోర్చా జిల్లా బృందం సందర్శించింది. ప్రిన్సిపాళ్లతో సమావేశమై విద్యార్థుల సమస్యలు, మౌలిక సదుపాయాలు, భోజన వసతులు, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, పరిశుభ్ర, వాతావరణం ఉండటం ముఖ్యమని, గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## అమ్మా నాన్నా చదువులో మీరే మా సగం బలం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి 09(తరంగాలు ):**

మహబూబాబాద్ జిల్లా విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ దేశీరామ్ నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు బి.బాబు అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దేశీరామ్ నాయక్, ఏటీడీఓ ఉపేందర్ హాజరయ్యారు. పదో తరగతి ఫలితాల మెరుగుద లపై చర్చించి, ఉపాధ్యాయు లు ,తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు, తల్లిదండ్రులు ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అనిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బేతోలులో ఘనంగా గ్యార్మి షరీఫ్





- **13వ కందిల్ ఉర్సు ఉత్సవాలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో గ్యార్మి షరీఫ్ (జెండా పండుగ) వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలు, నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు, ముస్లిం సోదరులు గ్యార్మి జెండాలను చేతబూని, డీజే పాటలు, డప్పు వాయిద్యాలు, నడుమ గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులోని ఉర్సు గుట్టపై హజ్రత్ మహబూబ్ సుభాని, దర్గాలో మరియు ఖబ్రస్తాన్ లో ఉన్న ఖాదర్ బాబా దర్గాల వద్దకు చేరుకుని గ్యార్మి జెండాలను ప్రతిష్టించారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) నిర్వహించారు.

### 13వ ఖందిల్ ఉర్సు ఉత్సవాలు

హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 13వ ఉర్సు సందర్భంగా ఖందిల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి 9:30 గంటలకు స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నుండి 13వ చాదర్, సందల్, కందిల్ జెండాల ఊరేగింపును వైభవంగా చేపట్టారు. డప్పు చప్పుళ్లు, డీజే హోరులో భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఉర్సు గుట్టపైకి చేరుకున్నారు. అక్కడ మహబూబ్ సుభాని దర్గా వద్ద చాదర్, సందల్, కందిల్ జెండాలను ప్రతిష్టించారు.

### నేడు (శనివారం) ప్రత్యేక ప్రార్థనలు

మొక్కల చెల్లింపు:

ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉర్సు గుట్టపై ఉన్న హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద ముస్లింలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యాటపోతులు సమర్పించి, కందులు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. ఉర్సు సందర్భంగా నేడు భారీ 'అన్నదానం కార్యక్రమంఉర్సును పురస్కరించుకుని గౌసియా పాక్ దర్గా జెండా గద్ద వద్ద 13వ చాదర్. సందల్. ఖందిల్. జండాలను ఫాతిహా నిర్వహించిన అనంతరం, గ్రామ ప్రభుత్వ పాఠశాల వద్ద భక్తులందరికీ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముజావర్లు, ఖాందిల్ కమిటీ సభ్యులు, భక్తులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యమే మనిషి మనుగడకు మూలం

- **జడ్జి స్వాతి మురారి**
- **మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):**



మహబూబాబాద్ జిల్లా దివ్యాంగులకు అండగా నిలవడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గుమ్మెల్ల దివ్యాంగుల సేవా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పిల్లలతో ముచ్చటించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అత్యంత కీలకమని అన్నారు. దివ్యాంగులకు చట్టపరంగా లభించే హక్కులు, నల్సా పథకం-2024 ద్వారా అందే ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. కేంద్రంలోని వసతులు, భోజనం, వైద్య సేవలను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సేవా కేంద్రం నిర్వాహకులు పాల్ రాజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చదువే కాదు నైపుణ్యమే ప్రపంచంలో నిజమైన ఆయుధం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09(తరంగాలు ):**

మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు పోటీ ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలంటే చదువుతో పాటు వివిధ నైపుణ్యాల ను పెంపొందించుకోవాలని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. మహబూబా బాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థ నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఆర్తి గార్డెన్స్ లో కళాశాల ప్రిన్సిపాల్ వై.కృష్ణ ప్రసాద్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో నిర్దేశించుకునే లక్ష్యాలే భవిష్యత్తుకు పునాది అని అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తులను గుర్తించి, స్పష్టమై న లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన మహబూబాబాద్ డీఎస్పీ ఎన్.తిరుపతిరావు మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో విద్యనభ్యసించి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, లక్ష్యం లేని చదువు జీవితానికి




ఉపయోగపడదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాస్, లక్ష్మణ్, డోలి లింగబాబు, పిల్లి సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ శంకర్, జూనియర్ ప్రిన్సిపల్ శ్రీపాల్ రెడ్డి, అధ్యాపకులు ప్రసాద్, రమేష్, రవిశంకర్,రాజు, ప్రసాద్, శేఖర్, కే ప్రసాద్, ఉప్పలయ్య, రవి, కుమార్, కిషన్, ముత్తయ్య, నరేష్, రేణుక, పూజిత, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యష్ 'టాక్సిక్'కు మరో షాక్.. రూ.200 కోట్ల ఓటీటీ డీల్‌పై నీలినీడలు!

కన్నడ రాకింగ్ స్టార్ యష్‌కు 'కేజీఎఫ్' సిరీస్ ఎలాంటి గుర్తింపును తీసు కొచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాలతో దేశ వ్యాప్తంగా భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్న ఆయన.. తదుపరి చిత్రాల విషయంలో ఎంతో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి 'టాక్సిక్' అనే భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ బిజినెస్‌పై తాజాగా పలు వార్తలు వినిపిస్తున్నాయి. 'టాక్సిక్' సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. యష్ చాలా కాలం తర్వాత హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కుల విషయంలో భారీ మొత్తంలో బిజినెస్ జరగనుందనే ప్రచారం సాగింది.

ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఈ ఒప్పందం విలువ సుమారు రూ.200 కోట్ల వరకు ఉండొచ్చని ప్రచారం జరిగింది. అయితే తాజా ప్రచారం ప్రకారం, సినిమా హక్కుల కోసం మొదట అనుకున్న స్థాయిలో డిమాండ్ లేదని తెలుస్తోంది. రూ.200 కోట్లుగా వినిపించిన ఓటీటీ డీల్ విలువ రూ.30 కోట్లకు తగ్గినట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి.

THARANGALU DAILY NEWS

శనివారం, 10 అక్టోబర్ , 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

## గోపాలపురం ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 09,తరంగాలు :** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం ఆడబిడ్డలకు కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు ఎంగిలి పూల బతుకమ్మ నుంచి సద్దుల వరకు ఆటపాటలతో అత్యంత వైభవంగా జరుపుకోవాలని వెంకట రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. గోపాలపురం ప్రజల సామూహిక జీవన విధానానికి కష్టసుఖాలను పంచుకునే ఐక్యతకు బతుకమ్మ నిదర్శనం అన్నారు ఎస్ ఆర్ స్కూల్ వేదికగా 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ సంబరాలలో ఆడబిడ్డలందరూ పాల్గొనాలని వెంకట రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

# తొమ్మిది రోజులపాటు వైభవంగా బతుకమ్మ సంబరాలు

- అక్టోబర్ 10 నుంచి 18 వరకు వేడుకలు.. పాల్గొనే ప్రతి మహిళకు బతుకమ్మ చీర పంపిణీ
- బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలి
- నేను సైతం ఫౌండేషన్ ఛైర్మన్, కార్పొరేటర్ అభ్యర్థి రావుల వెంకట రమేష్ గౌడ్

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 09,తరంగాలు :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురంలో తొమ్మిది రోజులపాటు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు నేను సైతం ఫౌండేషన్ ఛైర్మన్, కార్పొరేటర్ అభ్యర్థి రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. గోపాలపురంలోని ఎస్ఆర్ స్కూల్ వేదికగా అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### ఏడేళ్లుగా బతుకమ్మ సంబరాలు

నేను సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడేళ్లుగా ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామని వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అత్యంత వైభవోపేతంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమన్నారు.



### ప్రతి మహిళకు బతుకమ్మ చీర

తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ సంబరాల్లో పాల్గొనే ప్రతి మహిళకు హనుమకొండకు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ వరసిద్ధి సిల్క్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరను అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలందరూ సంప్రదాయ దుస్తులు ధరించి, పూల బతుకమ్మలతో వేడుకల్లో పాల్గొని పండుగ వైభవాన్ని మరింత పెంచాలని కోరారు.

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ప్రకృతిలో విరబూసే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి, గౌరమ్మను పూజిస్తూ మహిళలు వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడటం ఈ పండుగ ప్రత్యేకత. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో బతుకమ్మను కొలుస్తూ, కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని మహిళలు ప్రార్థిస్తారు.

పూల అందాలు, జానపద గీతాలు, సంప్రదాయ ఆటపాటలతో సాగే బతుకమ్మ సంబరాలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తాయి.

### విజయవంతం చేయాలని పిలుపు

గోపాలపురంలోని మహిళలందరూ అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఎస్ఆర్ స్కూల్ వేదికగా నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రావుల వెంకట రమేష్ గౌడ్ కోరారు. మహిళల భాగస్వామ్యంతో తొమ్మిది రోజుల వేడుకలను విజయవంతం చేసి, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

## భూ సర్వేలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

- నిబంధనల ప్రకారం భూ రీ-సర్వే పూర్తి చేయాలి
- చెన్నారంలో సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్టోబరు 9 (తరంగాలు):** భూ సర్వేలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని, నిబంధనల ప్రకారం భూ రీ-సర్వే పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పురోగతిని సమీక్షించి, పనుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న భూ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమేర సర్వే పూర్తయింది, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి, ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమిటి అనే అంశాలపై అధికారులతో సమీక్షించారు.భూ రీ-సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రీ-సర్వే కార్యక్రమాన్ని సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకుడు శ్రీనివాస్‌తో పాటు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ జాతీయస్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఏకశిల విద్యార్థిని







- విజేతగా తిరిగి రావాలని చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి ఆకాంక్ష

ఐనవోలు, అక్టోబర్ 09,(తరంగాలు ప్రతినిధి): న్యూఢిల్లీలో 12వ జాతీయస్థాయి సైన్స్ ఇన్స్పైర్ మనక్ పోటీలకు ఏకశిల విద్యార్థిని జెస్సీ ఎంపికైంది. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థిని ని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంకేతిక, క్రీడా రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రస్తుత, భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని కె.జెస్సీ విజేతగా తిరిగి రావాలని చైర్మన్ ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొన్న 24 మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యం.డి బాబా, వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్, గైడ్ టీచర్ గుర్రం రమేష్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో బతుకమ్మ సంబరాలు

- పూల పండుగలో సంప్రదాయ దుస్తులతో చిన్నారుల సందడి




వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థులు పూల బతుకమ్మలతో సందడి చేస్తూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. పూలతో బతుకమ్మలను అలంకరించే విధానం, పండుగ విశిష్టతను తెలుసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. చిన్నారుల సందడితో పాఠశాల ఆవరణ కళకళలాడింది.



## కాకతీయ పాఠశాలలో పూల పండుగ సందడి

- ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు
- రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చిన విద్యార్థినులు
- బతుకమ్మ పాటలతో మార్మోగిన కాకతీయ పాఠశాల
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ వేడుకలు



**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09,తరంగాలు :** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలు, బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ



తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి జరుపుకునే ఈ పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందన్నారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు.తొమ్మిది రోజుల పాటు మహిళలు తంగేడు, గునుగు, చామంతి తదితర ప్రకృతి సిద్ధమైన పూలతో బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో పేర్చి పూజిస్తారని వివరించారు. బతుకమ్మ చుట్టూ వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడటం, సంప్రదాయబద్ధంగా రోజుకో రకమైన నైవేద్యాన్ని సమర్పించడం ఈ పండుగ ప్రత్యేకతలని పేర్కొన్నారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాటలు పాడుతూ ఆటపాటల్లో పాల్గొని సందడి చేశారు. ఇటువంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతిని ప్రేమించే గొప్ప సంప్రదాయాన్ని భావితరాలకు అందించవచ్చని పాఠశాల యాజమాన్యం తెలిపింది.విద్యార్థినుల ఉత్సాహం, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో కాకతీయ పాఠశాలలో పండుగ శోభ సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# రైతుల ఉసురు తీస్తున్న కరెంట్ కోతలు







- కాంగ్రెస్ తుగ్లక్ పాలనతో రైతులకు కరెంటు కష్టాలు
- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
- ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి
- రైతుల కన్నీళ్లకు బాధ్యులెవరు? అప్రకటిత విద్యుత్ కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన వన్నాల వెంకటరమణ

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 09,(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, అస్తవ్యస్తమైన విద్యుత్ సరఫరాను నిరసిస్తూ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు దండు కిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం హైవే రోడ్డులోని తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద రైతులు, బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు రైతులకు కనీసం నాణ్యమైన విద్యుత్ కూడా అందించలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. అప్రకటిత విద్యుత్ కోతలతో వ్యవసాయ బోర్లు పనిచేయక, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇది రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వమని మండిపడ్డారు.

### పంట నష్టంపై తక్షణమే సర్వే చేయాలి

విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా ఎండిపోతున్న పంటలను ప్రభుత్వం తక్షణమే సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం అందించాలని డాక్టర్ వన్నాల వెంకటరమణ డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ధర్నాను అడ్డుకున్న పోలీసులు.. నాయకుల అరెస్టు

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తదితర నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను విమర్శించారు.

ఆందోళనను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అనంతరం బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమట జగన్మోహన్ రెడ్డి, దేవర శీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతనకంటి శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, యాదగిరిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జలగం రంజిత్ రావు, సిద్ధం నరేష్, ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బన్న ప్రభాకర్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,అమృత రావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పూల పండుగకు స్వాగతం

- సంప్రదాయాల బాటలో చిన్నారులు.. అంగన్వాడీలో బతుకమ్మ సందడి
- ఇల్లంద అంగన్వాడీ కేంద్రం--3లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09,(తరంగాలు)**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం--3లో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అంగన్వాడీ చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ వేడుకలను నిర్వహించారు. పూల పండుగ ప్రాముఖ్యతను పరిచయం చేయడంతో పాటు, చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహంతో అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మాధవి, ఆయా కవిత పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి: వన్నాల వెంకటరమణ



- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ కార్యశాల
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం
- ఎన్నికల కార్యశాలలో వన్నాల వెంకటరమణ దిశానిర్దేశం

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 09,(తరంగాలు)** :పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని డా.వన్నాల వెంకటరమణ అన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా కార్యాలయంలో ప్రత్యేక ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ తో పాటు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల సన్నద్ధత, పట్టభద్రుల ఓటరు నమోదు, క్షేత్రస్థాయి కార్యాచరణపై పలు సూచనలు చేశారు.

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, పోలింగ్ బూత్ స్థాయిలో సమన్వయాన్ని పెంపొందించడం, అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడం వంటి అంశాలపై కార్యశాలలో చర్చించారు. అనంతరం వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కార్యాచరణలో ప్రతి నాయకుడు, కార్యకర్త తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ ఎన్నికల సన్నద్ధత, బూత్ స్థాయి సమన్వయం, పట్టభద్రులతో నిరంతర సంబంధాల ప్రాధాన్యతను వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు యాదవ్, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లి కోటేశ్వరరావు, ఉదయ్ ప్రదీప్, వెంకట్ బోయ, జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతూ, సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.




# లండన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ





**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 09** : మహబూబాబాద్ పట్టణంలోని లండన్ కిడ్స్ ప్రీ ఓ హై స్కూల్ లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని రంగురంగుల బతుకమ్మలతో మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థులు రాముడు సీత దేవతల వేషధారణతో అలరించారు. చిన్నారుల వేషధారణ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బూర పూర్ణ చందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ అందరినీ ఆకట్టుకున్నారు ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ చరిత్ర విశిష్టతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బూర పూర్ణ చందర్ బూర శరణ్య ఏఓ గాడిపెల్లి సుమన్ ప్రిన్సిపల్స్ భూక్యా హిమబిందు గాడిపెల్లి మీనాక్షి ఇంచార్జ్ ప్రిన్సిపల్ మహేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS

శనివారం, 10 అక్టోబర్ , 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# రైతు ప్రభుత్వం కాదు రాబందుల ప్రభుత్వం!





- కాంగ్రెస్ తుగ్లక్ పాలనలోనే రైతులకు కరెంట్ కష్టాలు
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ధ్వజం.
- బీజేపీ రైతు ధర్నా.. నాయకుల అరెస్టులు

### పోలీసుల అడ్డగింతతో ఉద్రిక్తత

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 09,తరంగాలు :** అధికారంలోకి వస్తే రైతులకు స్వర్గధామం చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అన్నదాతలను నట్టేట ముంచిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, అనాలోచిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయని మండిపడ్డారు. ప్రోగ్రాం కన్వీనర్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి నేతృత్వంలో మరియు కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు దండు కిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం హైవే రోడ్డులోని తిమ్మాపురం సబ్స్టేషన్ వద్ద రైతులు, కిసాన్ మోర్చా నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ ఆందోళన కార్యక్రమానికి బస్వాపురం లక్ష్మీ నరసయ్య, గంట రవికుమార్, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, కొండేటి శ్రీధర్,

ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా బస్వాపురం నరసయ్య మాట్లాడుతూ, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు కనీసం 5-6 గంటలు కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వలేక చేతులెత్తేసారని విమర్శించారు. కాంగ్రెస్ మార్క్ తుగ్లక్ పాలన వల్ల సకాలంలో విద్యుత్ అందక, బోర్ల కింద నీరు లేక వరి పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది 'రైతు ప్రభుత్వం' కాదు, రైతుల రక్తం తాగే 'రాబందుల ప్రభుత్వం' అని దుయ్యబట్టారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని, లేనిపక్షంలో సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి అధికార దాహం తప్ప రైతుల సంక్షేమం పట్టదని విమర్శించారు. వరంగల్ జిల్లాలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారి, చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే పాలకులు ఏసీ రూముల్లో ఉంటూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి ఓట్లేసినందుకు ఈరోజు రైతులు రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరా వరి పంటను అధికారులు తక్షణమే సర్వే చేసి, బాధిత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల వరంగల్ జిల్లా వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యుత్ అధికారులు అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి కరెంట్ కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రైతుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు బీజేపీ మరియు కిసాన్ మోర్చా విశ్రమించబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్లు మర్తనేని ధర్మారావు, గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు పడమట జగన్మోహన్ రెడ్డి, దేవర శీను, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతనకంటి శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, యాదగిరిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జలగం రంజిత్ రావు, సిద్ధం నరేష్, ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, అమృత రావు, మరియు వరంగల్ జిల్లా బిజెపి పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# పద్మాక్షి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు

- అక్టోబర్ 11 నుంచి 22 వరకు వైభవంగా ఉత్సవాలు
- 21న రథోత్సవం.. 22న అమ్మవారి శాంతి కల్యాణం, తెప్పోత్సవం




**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 09,(తరంగాలు):** హనుమకొండలోని ఏకశిలా నగరంలో కొలువుదీరిన శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 22వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో మహోత్సవాల శుభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను బ్రహ్మశ్రీ నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని వెల్లడించారు. అక్టోబర్ 11న ఆదివారం ఉదయం 9 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులతో పాటు కుడా చైర్మన్ గుండు సుధారాణి, ప్రభాకర్, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొననున్నారు.

### ప్రతిరోజూ విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు

మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సుప్రభాతం, అభిషేకం, అమ్మవారి ప్రత్యేక అలంకరణ, ఉపనిషత్ పారాయణం, చండీ సప్తశతి హవనం, నవగ్రహ రుద్ర హవనం నిర్వహించనున్నారు. సాయంత్రం లలితా శాస్త్ర పారాయణం, చతుర్వేద స్వస్తి, హారతి, మంత్రపుష్పం, భగవద్గీత పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి.

### రోజుకో అలంకరణలో అమ్మవారి దర్శనం

శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు శైలపుత్రి అలంకరణ, రెండో రోజు బ్రహ్మచారిణి అలంకరణ, మూడో రోజు చంద్రఘంట అలంకరణ, నాలుగో రోజు కూష్మాండ అలంకరణ, ఐదో రోజు స్కందమాత అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఐదో రోజు ఉపాంగ లలితా వ్రతం, లక్ష పుష్పార్చన నిర్వహించనున్నారు.

ఆరవ రోజు కాత్యాయనీ అలంకరణ, ఏడో రోజు కాళరాత్రి అలంకరణ, ఎనిమిదో రోజు మహాగౌరీ అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారు. దుర్గాష్టమి సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనుండగా, అదే రోజు రాత్రి 12 గంటలకు కాళరాత్రి హవనం జరగనుంది.

తొమ్మిదో రోజు సిద్ధిదాత్రి అలంకరణతో పాటు మహర్నవమి సందర్భంగా సుహాసిని పూజ, మహాపూర్ణాహుతి, ఋత్విక్ సన్మానం నిర్వహించనున్నారు. పదో రోజు అపరాజితా దేవి అలంకరణతో విజయదశమి వేడుకలు, దసరా ఆయుధ పూజ కార్యక్రమాలు జరగనున్నాయి.

### 21న రథోత్సవం.. 22న శాంతి కల్యాణం, తెప్పోత్సవం

అక్టోబర్ 21వ తేదీ బుధవారం మహా స్నపనం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, ఉత్సవమూర్తి ఊరేగింపు వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 22వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవి శాంతి కల్యాణం నిర్వహించనున్నారు. సాయంత్రం పద్మాక్షి తటాకంలో తెప్పోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా నీలారపు రాజ్‌కుమార్, దేవాలయ అభివృద్ధి కార్యకర్త కనుకుంట్ల రవికుమార్, ప్రచార కార్యదర్శి మునుగోటి రమేష్, దేవాలయ అభివృద్ధి కార్యకర్త గోవర్ధన వెంకటరమణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల పేరుతో అర్ధరాత్రి వరకు డీజే హంగామా

- ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంప్‌లోని గిరిజన బాలికల హాస్టల్‌లో నిబంధనలు పాటిస్తున్నారా?
- డీజే శబ్దాలతో చుట్టుపక్కల నివాసితులకు ఇబ్బందులు..
- అధికారుల అనుమతులపై ప్రశ్నలు..



ఖమ్మం టౌన్ ఎడ్యుకేషన్ తరంగాలు న్యూస్. అక్టోబర్ 9

బతుకమ్మ ఉత్సవాల పేరుతో ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంప్‌లోని గిరిజన బాలికల కళాశాల హాస్టల్‌లో రాత్రి వేళ డీజే హంగామా చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాత్రి 10:30 గంటల సమయంలో పదుల సంఖ్యలో విద్యార్థినులు డీజే సంగీతానికి నృత్యాలు చేస్తున్న దృశ్యాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ కార్యక్రమానికి సంబంధిత ఉన్నతాధికారుల అనుమతి ఉందా? లేదా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**ఏ పరీక్షల వేళ వేడుకలపై ఆందోళన..**

వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినులు చదువుపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలో రాత్రి వేళల్లో డీజే సంగీతంతో వేడుకలు నిర్వహించడం విద్యార్థుల చదువుకు, విశ్రాంతికి ఆటంకం కలిగిస్తుందా? అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బతుకమ్మ పండుగ మరుసటి రోజు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందురోజు రాత్రే ఈ స్థాయిలో వేడుకలు నిర్వహించడంపై కొందరు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు సమాచారం.

**ఏ చుట్టుపక్కల నివాసితులకు శబ్ద కాలుష్యం?**

హాస్టల్ పరిసరాల్లో డీజే శబ్దాల కారణంగా చుట్టుపక్కల ఇళ్లలో నివసించే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్థానికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో అధిక శబ్దంతో సంగీతం వినిపిస్తే చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. పండుగ వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరి హక్కే అయినప్పటికీ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా నిబంధనల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది.

**అధికారులు స్పందించాలి**

గిరిజన బాలికల హాస్టల్‌లో రాత్రి వేళ డీజే కార్యక్రమానికి అనుమతులు తీసుకున్నారా? అనుమతులు ఉంటే ఏ సమయం వరకు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చారు? శబ్ద నియంత్రణ నిబంధనలు పాటించారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉంది. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ పర్యవేక్షణ అధికారులు ఈ ఘటనపై వాస్తవాలను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

పండుగల పేరుతో విద్యార్థుల చదువుకు, స్థానిక ప్రజల ప్రశాంతతకు భంగం కలగకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శాంసన్ మెరుపు ఫిఫ్టీ.. పవర్ ప్లేలో విండీస్‌పై రికార్డు స్కోర్..!



రాంచీలో ఓపెనర్ సంజూ శాంసన్(74 నాటౌట్) దం చేస్తున్నాడు. వెస్టిండీస్ బౌలర్ల భరతం పట్టిన సంజూ 21 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. మరో ఎండ్‌లో ఇషాన్ కిషన్(43 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించగా టీమిండియా స్కోర్ బోర్డు పరుగులు తీసింది. వీరిద్దరి విధ్వంసంతో పవర్ ప్లేలో విండీస్‌పై అత్యధిక స్కోర్ నమోదు చేసింది మెన్ ఇన్ బ్లూ. ఫామ్ అందుకున్న సంజూ శాంసన్(74 నాటౌట్) రెండో టీ20లో ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడుతున్నాడు. రాంచీలో యథేచ్ఛగా ఆడుతున్న శాంసన్.. 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చెలరేగగా పవర్ ప్లేలో భారత్ రన్స్ కొట్టింది. అకీల్ హోసేన్ ఓవర్లో వరసగా 4, 6, 6, 4తో 22 పరుగులు పిండుకున్న సంజూ.. షెపర్డ్ వేసిన ఆరో ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో ఈ ఫార్మాట్‌లో 11వ అర్ధ శతకం సాధించాడు. శాంసన్ జోరుతో పవర్ ప్లేలో 79 రన్స్ చేసింది ఇండియా. ఫలితంగా ఈ ఫార్మాట వెస్టిండీస్‌పై గతంలో అత్యధిక స్కోర్‌గా ఉన్న 72 పరుగుల రికార్డు బద్ధలైంది. అభిషేక్ శర్మ(20) ఔటయ్యాక దూకుడు పెంచిన సంజూకు ఇషాన్ కిషన్(43 నాటౌట్) అగ్నికి వాయువులా తోడయ్యాడు. దాంతో..11 ఓవర్లలో 139 టీమిండియా రన్స్ కొట్టింది.